రాగం కళ్యాణి తాళం : ఆది

పల్లవి॥ దేవాది దేవా ప్రేమ స్వభావా

అ॥ ప॥ ప్రభో మెహెర్ బాబా

ప్రియతమా మనసు హారతిదే (2 సార్లు) ॥దే॥

1) ప్రేమజ్యోతి మాహృది వెలిగించు (ము)
కామ క్రోధముల మది తొలంగించు (ము)
దామను వీడక నిను ప్రేమించు
మము కరుణించవయా ప్రియతమా (2సార్లు) ॥దే॥

2) నీ దివ్య నామమె మదిని స్మరించు
నీ దివ్య రూపమె హృది తిలకించు
నీ దివ్య పదములె ఆరాధించు
మము కరుణించవయా ప్రియతమా (2సార్లు) ॥దే॥

3) అహంకారము హారతి కాగా
ఇహామే పరమై ప్రకాశించగా
పాహి శరణు సాయుజ్యము పొందగా
మము కరుణించవయా ప్రియతమా (2సార్లు) ॥దే॥